## నేడు షష్ఠి సందర్భంగా సుబ్రమణ్య స్వామికి విశేష పూజలు...

విభారే న్యూస్ జూన్ 19 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురు దత్త శ్రీ గురు దత్త శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయంలో నేడు శనివారం ,షష్ఠి కలసి ఉన్న శుభ సందర్భంగా శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారికి అత్యంత విశేషంగా పూజలు, అర్చనలు,సర్ప సూక్త విధానంగా పంచామృత అభిషేకాలు జరుగును. వివాహ సమస్యలు, భూ సమస్యలు, సంతాన సమస్యలు ఉన్నవారు ఈరోజు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన ద్వారా తమ సమస్యలను దూరం చేసుకోగలరు..ఈరోజు స్వామి వారి ఆరాధన విశేష ఫలితాన్నిస్తుంది..పంచామృత అభిషేకం - 200/-కందుల హారతులు - 55/-మాసపూజ - 300/-నిత్య పూజ -3000/- స్వామి వారి డాలర్ - 100/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ - 7995202082గూగుల్ పే ఫోన్ పే నెంబరు..8896123777 ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు..08518-234388



## రేపు జేష్ట శుద్ధ సప్తమి సందర్భంగా సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు..

విభారే న్యూస్ జూన్ 19 కర్నూలు జిల్లా ప్రతినిధి...జయ గురుదత్త శ్రీ గురు దత్త ! స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ సప్తమి21-06-2026 ఆదివారం శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయం లో అష్టోత్తరశత కలశ స్థాపన,యంత్రపూజ ,అభిషేకం శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్య నారాయణ స్వామి ఆలయం లో నిర్వహిస్తున్నారు.కావున భక్తులందరూ ఈ పూజలో పాల్గొని సూర్య నారాయణ స్వామి కృపకు పాత్రులుకాగలరు.ఈ పూజలో పాల్గొని భక్తులకు సూర్య నారాయణ స్వామి వారి ప్రసాదంగా స్వామి వారి డాలర్ ఇవ్వటం జరుగుతుంది కావున భక్తులందరూ ఈ పూజా కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసినదిగా కోరుతున్నాము యంత్ర కలశపూజ రుసుము -300సంప్రదించవలసిన నెం- శేషసాయి శర్మ : 7981012787ఫోన్ పే గూగుల్ పే నెంబరు..8896123777



## విద్యలో విరిసిన విద్యా కుసుమాన్ని సన్మానించిన నారాయణ కళాశాల అధ్యాపక బృందం..



విభారే న్యూస్ జూన్ 19 ఎమ్మిగనూరు..రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎమ్మిగనూరు నారాయణ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న సిరి చందన అను అమ్మాయి 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం , రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది... అమ్మాయి సాధించిన విజయం పట్ల కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు .అమ్మాయిని కాలేజీ యాజమాన్యం సన్మానించడం జరిగింది..తల్లిదండ్రులు నాగేంద్ర కుమార్ , అరుణలు తమ బిడ్డ విజయానికి కారణమైన నారాయణ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి--

### మున్సిపల్ కమిషనర్ బి శేషన్న--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 19:నంద్యాల పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచే దిశగా మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న శుక్రవారం ఉదయం పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ పనులను పరిశీలించారు. ప్రధాన రహదారులు, చెత్త సేకరణ కేంద్రాలు, డంపింగ్ పాయింట్ల వద్ద జరుగుతున్న పనులను స్వయంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రతిరోజూ సమయానికి సేకరణ చేపట్టాలని, రహదారుల పక్కన చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. చెత్త తరలింపు వాహనాలు నిర్దేశిత సమయాలకు పనిచేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య చర్యలను మరింత వేగవంతం చేయాలని, చెత్త నిల్వ ఉండే ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు.

## నేషనల్ మజ్దూర్ యూనియన్ సర్వ సభ్య సమావేశం..

విభారే న్యూస్ జూన్ 19 ఎమ్మిగనూరు..స్థానిక రాజేశ్వరి లాడ్జ్ మీటింగ్ హాల్లో ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ శుక్రవారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ మజ్దూర్ యూనియన్ సహాయ కార్యదర్శి సి. మద్దిలేటి, ఇస్వి లక్ష్మన్న పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి లక్ష్మన్న అధ్యక్షత వహించారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రీజనల్ అధ్యక్షులు ఎన్ ర్ నాయుడు, రీజనల్ కార్యదర్శి పిఎండి ఇస్మాయిల్ పాల్గొన్నారు. డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మా డిపోలో డిపో మేనేజర్ అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని పనిచేసే మనిషికి ఆయన టెన్షన్ పెడుతున్నాడని ఆ టెన్షన్ వల్ల ఇటీవల రాజ్ కమార్ ఎలక్ట్రిషన్ బీపీ పెరిగి మైండ్ లో నరాలు చిట్లి ఉన్నాయని డాక్టర్లు చెబుతున్నారని ఎప్పుడైనా పిలిస్తే పలికే రాజ్ కుమార్ డిపో మేనేజర్ చార్జిషీట్ ఇష్యూ చేశారని ఆ దిగులుతోనే ఆయనకు బీపీ పెరిగిందని ఆయన ఇప్పటికీ కర్నూలు మెడికల్ ఆఫీసర్ సలహా మేరకు మైక్యూర్ హాస్పిటల్ లో అడ్మిట్ అయి ఉన్నాడని డిపో మేనేజర్ చేస్తున్న ఆగడాలను ఆపాలని ఆయన స్టేట్ నాయకులను రీజనల్ నాయకులను కోరారు.రీజనల్ సహాయ కార్యదర్శి ఎన్పీయం మాట్లాడుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఇదివరలో ఎక్కువ సంఖ్యలో సభ్యత్వం ఉండేదని దానిని మరల ఆ స్థాయికి తీసుకెళ్లాలని దానికి కావాల్సిన సహాయ సహకారాలు స్టేట్ నుండి వచ్చిన రీజన్ నుంచి వచ్చిన నాయకుల అందించాలని కోరారు.ఈ సభకు అధ్యక్షత వహించిన లక్ష్మన్న మాట్లాడుతూ డిపో మేనేజర్ తో మీటింగ్ తర్వాత మాట్లాడతానని ఏవైనా సిక్ జీతాలు తదితర వాటి గురించి ఆయనకు చెబుతానని, మీటింగ్ తర్వాత డిపో మేనేజర్ ను కలిసి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నాయకులు మద్దిలేటి మాట్లాడుతూ డిపోలో డిపో కార్యదర్శి మాత్రమే పనిచేస్తే పనులు కావని ప్రతి ఒక్కరూ ఆయనకు చేయూతగా ఉండాలని మిగతా నాయకులు కూడా తమ తమ పని చేసుకుంటూ పోవాలని హితవు పలికారు.రీజనల్ అధ్యక్షుడు ఎన్ ఆర్ నాయుడు, రీజనల్ కార్యదర్శి పిఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ రాబోవు సిసిఎస్ ఎలక్షన్లో మన సభ్యత్వం ఎంత ఉన్నా గెలుపును ఆశించాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సుమారు 60 మంది నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## నీట్ కేంద్రాలపై ఏఎస్పీ తనిఖీ--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 19:ఈనెల 21న జరగనున్న నీట్ ప్రవేశ పరీక్షను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావళి పరీక్షా కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు వన్‌టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా కేంద్రాల నిర్వాహకులు, కో-ఆర్డినేటర్లతో సమావేశమైన ఏఎస్పీ, పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత, నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, పోలీసు సిబ్బంది-పరీక్షా నిర్వాహకులు సమన్వయంతో పనిచేసి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.



## ప్రత్యేక గ్రీవెన్స్ వేదికలో వినతుల స్వీకరణ---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి , జూన్ 19: ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. "వన్ మంత్ ? ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులోని ఎం.ఎం. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి నెల రోజుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి సంబంధించిన పురోగతిని నేరుగా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు, రెవెన్యూ, భూ వివాదాలు తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపడతామని తెలిపారు.ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారాన్ని నియోజకవర్గ స్థాయికి తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు, జిల్లా, రాష్ట్ర స్థాయి అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.కార్యక్రమంలో హౌస్‌హోల్డింగ్ మ్యాపింగ్, భూ ఆక్రమణ, ప్రభుత్వ రికార్డుల సవరణ తదితర అంశాలకు సంబంధించిన వినతులను అధికారులు స్వీకరించారు.



## నంద్యాలలో జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు---

### పోటీలను ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి--

### చదరంగం ఏకాగ్రత, మేధోశక్తిని పెంచుతుందని డాక్టర్ రవి కృష్ణ---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 19:నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు.రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం విద్యార్థుల్లో మానసిక వికాసం, పట్టుదల, గెలుపు?ఓటములను స్వీకరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మేధోశక్తి, ఏకాగ్రతను పెంచుతుందని, విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు.జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ పోటీల్లో విజేతలైన క్రీడాకారులు విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమంలో ఆర్బిటర్ సుజాత, కోచ్ సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## యోగాంధ్ర ఏర్పాట్లు పూర్తి చేయాలి--

### జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 19:జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలో చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం యోగాంధ్ర, స్వర్ణ ఆంధ్ర?స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తో పాటు అన్ని యోగా వేదికల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.స్వర్ణ ఆంధ్ర?స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను కూడా ప్రజల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే విధంగా నిర్వహించాలని, కార్యక్రమాల వివరాలను యాప్‌లో సకాలంలో నమోదు చేయాలని తెలిపారు.జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 4 లక్షల మంది పాల్గొనేవారు, 4,600 యోగా వేదికలు నమోదు అయ్యాయని తెలిపారు. యోగా శిక్షణ, హాజరు నమోదు, ఫోటోలు, ఇతర వివరాలను యాప్‌లో వెంటనే అప్‌లోడ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెలికాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుకు అధికారుల ఆదర్శం--

### బస్సుల్లో ప్రయాణించిన జిల్లా యంత్రాంగం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 19 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా అధికారులు ఇంధన పొదుపుకు వినూత్నంగా ముందడుగు వేశారు. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్తో పాటు వివిధ శాఖల అధికారులు వ్యక్తిగత వాహనాలకు బదులుగా ప్రత్యేక బస్సుల్లో సమిష్టిగా ప్రయాణించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని, అధికారులు ఆచరణ ద్వారా ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా అధికారిక పర్యటనలు, తనిఖీల సందర్భాల్లో సమిష్టి ప్రయాణాన్ని ప్రోత్సహిస్తూ ఇంధన వినియోగం, ప్రభుత్వ వ్యయాలను తగ్గించే చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## జనతా వారధిలో ప్రజా సమస్యల స్వీకరణ--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 19:రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జనతా వారధి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించారు.కార్యక్రమానికి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా జనతా వారధి కన్వీనర్ కశెట్టి చంద్రశేఖర్, కో-కన్వీనర్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే జనతా వారధి కార్యక్రమం లక్ష్యమన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై తమ సమస్యలను వివరించారు.స్వీకరించిన వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని అభిరుచి మధు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190